batukammanews.com TEL/2019/78873

# బతుకమ్మ

తాజా వార్తల సద్దిమూట

7 ఏప్రిల్ 2026
మంగళవారం

## ఒకేసారి మూడు నెలల
# రేషన్ బియ్యం



చౌక ధరల దుకాణాలలో గంటల తరబడి క్యూ

02

## అక్రమ మొరం
## తవ్వకాలపై
# సీసీఎస్ మెరుపుదాడి






వాహనాలను స్వాధీనం చేసుకున్న సీసీఎస్ అధికారులు

నిజామాబాద్ క్రైం, బతుకమ్మ :నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐపీఎస్ ఆదేశాల మేరకు నగరంలో అక్రమ మొరం తవ్వకాలపై పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో సీసీఎస్ ఏసీపీ మస్తాన్ అలీ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం మెరుపుదాడి నిర్వహించింది.నందిపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలుగుట్ట వెనుక భాగంలో అక్రమంగా మొరం తవ్వకాలు జరుగుతున్నాయన్న సమాచారం మేరకు అక్కడికి చేరుకున్న సీసీఎస్ సిబ్బంది విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో అక్రమ తవ్వకాల కోసం వినియోగిస్తున్న 3 టిప్పర్లు, 2 జేసీబీ యంత్రాలు, 1 ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నారు.స్వాధీనం చేసిన వాహనాలను తదుపరి చర్యల కోసం నందిపేట్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ కి అప్పగించినట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య అక్రమ తవ్వకాలపై ఎవరైనా పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నగరంలో చట్టవిరుద్ధ కార్యకలాపాలపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

## ప్రజావాణికి
# 95 ఫిర్యాదులు



నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ :ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 95 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్, దిలీప్ కుమార్, సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, డీఆర్డీఓ సాయాగౌడ్, ఆర్డీఓ రాజేంద్రకుమార్, ఆర్మూర్ ఏ.సీ.పీ వెంకటేశ్వర్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.



# ప్రజావాణిలో 32 ఫిర్యాదులను స్వీకరించిన సీపీ

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ :ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని వేగవంతంగా పరిష్కరించేందుకు నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, నిజామాబాదు పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదిదారులు హాజరై తమ సమస్యలను వినిపించారు.ఈ సందర్భంగా మొత్తం 32 ఫిర్యాదులను కమిషనర్ స్వీకరించారు. ఫిర్యాదిదారుల సమస్యలను శ్రద్ధగా విన్న ఆయన, వాటిని చట్టప్రకారం త్వరితగతిన పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు. అలాగే, సంబంధిత పోలీస్ స్టేషన్ల ఎస్.ఐలు, సి.ఐలతో ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యల స్థితిగతులను తెలుసుకొని, తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు ఎలాంటి భయాలు లేకుండా, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా పోలీస్ సేవలను వినియోగించుకోవాలని కమిషనర్ సూచించారు.




02




# మండల స్థాయి సభలను విజయవంతం చేయాలి



02

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ :ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 16వ తేదీన జరిగే మండల స్థాయి సభలు విజయవంతం అయ్యేలా కృషి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.